ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. బ్రిక్స్ వైవిధ్యమే ప్రత్యేక గుర్తింపుగా నిలవాలని , సహకారమే ప్రేరణగా ఉండాలని , పురోగతి మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.
2. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు బీజేపీ కార్యకర్తలు, ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలు పలు స్వచ్ఛంద సంస్థలు దేశ వ్యాప్తంగా " సేవా సంకల్ప్ అభియాన్"ను చేపడతాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.
3. ఈరోజు మధ్య మహారాష్ట్ర, సౌరాష్ట్ర, కచ్, తెలంగాణ, విదర్భ, మధ్యప్రదేశ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున IMD 'ఆరెంజ్ అలర్ట్' ను జారీ చేసింది.
4. ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈరోజు జరిగే మూడు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల సిరీస్ లో భారత్, అఫ్గానిస్థాన్ తో ఆడుతుంది.

**BRICS SUMMIT-CONCLUDES**

18వ బ్రిక్స్ సమ్మిట్ ఈరోజు న్యూఢిల్లీలో ముగిసింది. బ్రిక్స్ వైవిధ్యమే ప్రత్యేక గుర్తింపుగా నిలవాలని, సహకారమే ప్రేరణగా ఉండాలని , పురోగతి మానవాళి శ్రేయస్సుకు తోడ్పడాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ స దస్సు ముగింపు సమావేశంలో మాట్లాడుతూ మోదీ... బ్రిక్స్ అనేది కేవలం కొన్ని దేశాల సమూహం మాత్రమే కాదని, అది పరిష్కారాలను అందించే ఒక వ్యవస్థని పేర్కొన్నారు. గత రెండు రోజులుగా జరిగిన చర్చలు ఈ నమ్మకాన్ని మరింత బలోపేతం చేశాయని చెప్పారు. ఈ సదస్సులో ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ' ఉమ్మడి దృక్పథానికి , భవిష్యత్ సహకారానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్ణయించిన ఫలితాలన్నింటినీ నిర్దిష్ట

సమయంలోగా అమలు చేస్తూ , వాటి ప్రయోజనాలు చివరి వ్యక్తి వరకు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ వ్యవస్థ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్పష్టమైన మార్పు తెచ్చేలా సభ్య దేశాలు కలిసికట్టుగా పనిచేస్తాయని ప్రధాని తెలిపారు.

బైట్ ... నరేంద్రమోదీ, ప్రధానమంత్రి

బ్రిక్స్ కూటమి తన మూడవ దశాబ్దంలోకి అడుగుపెట్టడానికి సిద్ధంగా ఉందని పేర్కొంటూ ... ప్రపంచం ఇప్పుడు ఈ కూటమి నుండి కేవలం ఆలోచనలు , కట్టుబాట్లను మాత్రమే కాకుండా స్పష్టమైన, ప్రత్యక్ష ఫలితాలను ఆశిస్తోందని మోదీ స్పష్టం చేశారు. అందరి ఉమ్మడి కృషి ద్వారా బ్రిక్స్ ఈ అంచనాలను అందుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే , తదుపరి బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను స్వీకరించనున్న చైనాకు ప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు, ప్రారంభోత్సవ ప్రసంగంలో మోదీ మాట్లాడుతూ ... బ్రిక్స్ కూటమిలో స్థితిస్థాపకతను పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

NSD

**JAISHANKAR-SAUDI FM**

న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమ్మిట్ సందర్భంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఈరోజు సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్ అల్ సౌద్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఇరువురు నాయకులు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్ - సౌదీ అరేబియా మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలపై చర్చించారు.

NSD

**SHAH-SEVA ABHIYAN**

ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలు పలు స్వచ్ఛంద సంస్థలు దేశవ్యాప్తంగా " సేవా సంకల్ప్ అభియాన్"ను చేపడతాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ఈరోజు ముంబైలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమిత్ షా... ప్రజల భాగస్వామ్యం ద్వారా 'వికసిత్ భారత్' విజన్‌కు

తోడ్పాటు అందించడమే ఈ ప్రచారం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సెప్టెంబర్ 17వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం అని, అలాగే ఈ ఏడాది అక్టోబర్ నాటికి ఆయన ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజాసేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారని చెప్పారు. ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వంలో చేపట్టిన వివిధ మౌలిక సదుపాయాలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా ప్రముఖంగా ప్రస్తావించారు.

NSD

**AYUSH-NEW DELHI DECLARATION**

న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో సాంప్రదాయ, సమగ్ర వైద్య విధానాలకు గుర్తింపు లభించడం అనేది సాంప్రదాయ వైద్యంలో ప్రపంచ సహకారాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగని ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్‌రావు జాధవ్ తెలిపారు. బ్రిక్స్ హెల్త్ ట్రాక్ కింద TCIM పై ప్రతిపాదించిన బ్రిక్స్ నిపుణుల వర్కింగ్ గ్రూప్, సభ్య దేశాలు తమ జ్ఞానాన్ని పంచుకోవడానికి, పరిశోధనలను బలోపేతం చేయడానికి, సంబంధిత విధానాలను ముందుకు తీసుకెళ్లడానికి ఒక అర్థవంతమైన వేదికను అందిస్తుందని మంత్రి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఆయుర్వేదం, ఇతర సాంప్రదాయ వైద్య విధానాలను శాస్త్రీయ పరిశోధనలు, నాణ్యతా ప్రమాణాలు, అంతర్జాతీయ సహకారం ద్వారా ప్రోత్సహించడానికి భారతదేశం కట్టుబడి ఉందని మంత్రి చెప్పారు.

NSD

**JITENDRA SINGH-CEPI COUNCIL**

మహమ్మారులను ఎదుర్కొనే సన్నద్ధతలో భారతదేశం పదేళ్ల క్రితం ఉన్న పరిమితులను దాటి ఎంతో ముందుకు సాగిందని, ఈరోజు ఒక శక్తివంతమైన బయో-ఎకానమీ, బలమైన వ్యాక్సిన్ అభివృద్ధి సామర్థ్యాలు, భవిష్యత్ మహమ్మారుల నివారణకు ప్రపంచస్థాయిలో తోడ్పడే వైజ్ఞానిక వ్యవస్థను నిర్మించుకుందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. న్యూఢిల్లీలో ఈరోజు ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి... ఆరోగ్య ముప్పులను

ఎదుర్కొనేందుకు ప్రపంచ బయోమెడికల్ పరిష్కారాల నిధికి భారతదేశం తనవంతు సహకారాన్ని అందించగలదని అన్నారు. కొత్తగా వచ్చే ఆరోగ్య ముప్పులకు వేగంగా స్పందించే స్వంత సామర్థ్యాన్ని బలోపేతం చేసుకుంటూనే, తన వైజ్ఞానిక నైపుణ్యం, పరిశోధనా మౌలిక సదుపాయాలు, వ్యాధుల వైవిధ్యాన్ని ప్రపంచ మహమ్మారి సన్నద్ధత వ్యవస్థకు అందించడానికి దేశం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

NSD

**NAIDU-CHENNAI AIRPORT**

చెన్నై విమానాశ్రయం టెర్మినల్-1 వద్ద ఏర్పాటు చేసిన 'క్యాబ్ పికప్ ప్లాజా'ను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రయాణికుల సౌకర్యాన్ని మరింత పెంపొందించడంలో ఇది మరో కీలకమైన అడుగు అని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక సోషల్ మీడియా పోస్ట్ లో తెలిపింది. విమానాశ్రయం నుండి బయలుదేరే ప్రయాణికులకు మరింత సులభంగా, క్రమబద్ధంగా, ఎటువంటి అంతరాయం లేని క్యాబ్ పికప్ అనుభవాన్ని అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం.

NSD

**CHOUHAN-INTERACTION**

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు న్యూఢిల్లీలోని కృషి విజ్ఞాన్ కేంద్రాలు, భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థలోని రైతులతో ముఖాముఖి చర్చించారు. రైతుల సమస్యలను పరిష్కరించే నమ్మకమైన కేంద్రాలుగా కృషి విజ్ఞాన్ కేంద్రాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చౌహాన్ తెలిపారు.

NSD

**DAY IMD WEATHER**

ఈరోజు గుజరాత్‌లో భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే ఈరోజు మధ్య మహారాష్ట్ర, సౌరాష్ట్ర, కచ్, తెలంగాణ, విదర్భ, మధ్యప్రదేశ్‌లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున IMD ఆరెంజ్ అలర్ట్ ను జారీ చేసింది. రేపటి వరకు ఢిల్లీ, హర్యానా, చండీగఢ్, పంజాబ్, తూర్పు రాజస్థాన్,

పశ్చిమ బెంగాల్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, సిక్కింతో సహా ఈశాన్య రాష్ట్రాలలో రాబోయే రెండు రోజుల పాటు ఇదే విధమైన వాతావరణ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, మరాఠ్వాడా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, బిహార్, జార్ఖండ్, ఒడిశాలో రేపటి వరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**CRICKET - IND-AFG T20I**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఈరోజు జరిగే మూడు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్, అఫ్గానిస్థాన్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. రెండవ టీ20 మ్యాచ్ మంగళవారం, మూడవది, చివరి మ్యాచ్ గురువారం జరుగుతాయి. ఈ మూడు మ్యాచ్‌లు కూడా అరుణ్ జైట్లీ స్టేడియంలోనే జరుగుతాయి.

NSD

**NT. CRICKET-T20 ASIA CUP**

దుబాయ్‌లో జరిగే టీ20 మహిళల ఆసియా కప్ క్రికెట్ ఫైనల్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ శ్రీలంకతో భారత్ ఈరోజు తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్ - గ్రూప్-ఎలో మూడు విజయాలతో అగ్రస్థానంలో నిలిచి అజేయంగా ఫైనల్‌కు చేరింది. మరోవైపు శ్రీలంక కూడా తన గ్రూప్ దశలోని మూడు మ్యాచ్‌ల్లో గెలిచి ఫైనల్‌లో చోటు దక్కించుకుంది.

NSD

**SWATI::NAVNEET EP-I 13.09.2026**

**BRICS SUMMIT-CONCLUDES**

The 18th BRICS Summit concluded in New Delhi today, with Prime Minister Narendra Modi underscoring that BRICS' diversity should remain its identity, cooperation its inspiration and its progress should contribute to the cause of humanity. In his closing remarks on the final day of the two-day Summit, the Prime Minister said, BRICS is not merely a grouping of nations but an ecosystem of solutions. He said the discussions over the past two days had further strengthened this conviction. Mr. Modi expressed

hope that the New Delhi Declaration adopted at the Summit would provide clear direction for a shared vision and future cooperation. He stressed the need to translate all outcomes into time-bound actions that deliver last-mile impact. The Prime Minister said BRICS nations would work together to ensure that the BRICS framework moves beyond mere documentation and creates a tangible impact on the ground.

**(S/B PM)**

Saying that BRICS is poised to enter its third decade, Mr. Modi asserted that the world now expects concrete results from the grouping, and not merely ideas and commitments. He expressed confidence that BRICS would live up to these expectations through collective efforts. The Prime Minister also extended his best wishes to China as the next Chair of BRICS.

**(S/B PM)**

Earlier, in his opening remarks, Prime Minister Modi said special emphasis had been placed on enhancing resilience within the BRICS grouping, as pandemics, climate disasters and supply-chain disruptions have shown that no crisis remains confined to one region in today's interconnected world. In the session on Resilience, Innovation, Cooperation and Sustainability, Mr. Modi emphasised the importance of identifying challenges in a timely manner, preparing for them and taking immediate action. He said a consensus had been reached on a BRICS Integrated Early Warning System for the prevention of and response to infectious diseases. He added that Early Warning Data Integration Guidelines had been formulated for disaster management.

**(S/B PM)**

Mr. Modi cautioned that the weaponisation of technology and critical minerals could become a hurdle to progress. He said BRICS nations had stressed the need for inclusivity in the adoption of technology.

Prime Minister Modi further said an initiative had been proposed to establish the BRICS-MSME Cooperation Portal to connect small enterprises with knowledge, finance and new markets. The BRICS Urban Mobility Hub has been established to facilitate the sharing of best practices among cities. Mr. Modi said a BRICS Digital Centre of Excellence for Smart Grids and Energy Storage had also been established, which would help make clean energy systems more reliable, efficient and accessible.

The Prime Minister expressed the view that the benefits of solutions developed within BRICS should not be limited to the grouping alone. He

said these solutions should be made adaptable and accessible to meet the needs of the Global South. Mr. Modi noted that the trust of Global South nations in BRICS has grown because their voices are heard and their experiences are respected. He said the strength of BRICS lies in diversity and cooperation.

Mr. Modi further said the BRICS Logistics Supply Chain Cooperation Framework would help make supply chains more reliable and resilient. Under the umbrella of innovation, the BRICS Incubator Network will connect startups and incubators.

Prime Minister Modi said India had proposed the BRICS Startup Innovation Fund to promote innovative and scalable solutions. He added that the BRICS Network on Digital Agriculture would create new opportunities for farmers by aligning artificial intelligence, geospatial technology and digital public infrastructure with their actual needs.

Earlier, Prime Minister Modi welcomed the leaders of BRICS partner countries on the second and final day of the Summit. They included Malaysian Prime Minister Anwar Ibrahim, Vietnamese Prime Minister Le Minh Hung, Saudi Arabian Foreign Minister Faisal bin Farhan and United Nations Secretary-General António Guterres.

The leaders later posed for a family photograph. The ten BRICS partner countries are Belarus, Bolivia, Kazakhstan, Cuba, Malaysia, Nigeria, Thailand, Uganda, Uzbekistan and Vietnam. Our correspondent has the details:

**(V/C - ANKIT/ DIPENDRA)**

**"*The two-day summit focused on Resilience, Innovation, Cooperation and Sustainability, with more than 50 practical outcomes. The summit deliberated on major global and regional issues, including global governance reform, international trade, terrorism, peace and security, artificial intelligence, climate change, healthcare and sustainable development. The leaders supported stronger cooperation in pandemic preparedness and an integrated early-warning system for infectious diseases. On the situation in West Asia, BRICS leaders called for maximum restraint, dialogue and diplomacy, and stressed the need to protect civilians and civilian infrastructure. The leaders strongly condemned terrorism in all its forms and manifestations and reiterated their commitment to a policy of zero tolerance towards terrorism. The New Delhi Declaration is expected to pave the way*****

***<u>for enhanced BRICS cooperation in economic development, technology, healthcare, climate action and global governance, while strengthening the voice of the Global South. This summit was highly significant from the perspective of global politics, the economy, and multilateral cooperation. The Discussions on the situation in West Asia and issues related to international peace and security made it clear that BRICS is no longer merely a platform for economic cooperation, but its role in the global political discourse is also steadily expanding. THIS IS ANKIT KUMAR FOR AKASHVANI NEWS, DELHI."</u>***

**<><><>REPORTING UNIT/MAIL/1834**

**SWATI::MEENU EP-I 13.09.2026**

**JAISHANKAR-SAUDI FM**

External Affairs Minister Dr. S. Jaishankar today held a meeting with Saudi Foreign Minister Prince Faisal bin Farhan Al Saud on the sidelines of the BRICS Summit in New Delhi. The two leaders exchanged views on regional and global developments and discussed ways to further advance bilateral cooperation between India and Saudi Arabia.

<><><>**BRICS TEAM/1651 HRS**

**SWATI::MEENU EP-I 13.09.2026**

**SHAH-SEVA ABHIYAN**

Union Home Minister Amit Shah today announced that Bharatiya Janata Party workers, NDA partners and several voluntary organisations will undertake the “Seva Sankalp Abhiyan” across the country between 17th of this month and 17th of October. Addressing media persons in Mumbai, Mr. Shah said, the campaign aims to contribute to the vision of a Viksit Bharat through Jan Bhagidari. Mr. Shah said, 17th of September marks Prime Minister Narendra Modi’s birthday, while October this year marks the completion of 25 years of his public service as Chief Minister and Prime Minister. He also highlighted various infrastructure, social and cultural initiatives undertaken under the NDA government led by Prime Minister Modi.

<><><>**C PRARTHANA, SHAILAJA TIWALE, MUMBAI, MAIL,1722 HRS.**

**SWATI::LAXMI EP-I 13.09.2026**

**AYUSH-NEW DELHI DECLARATION**

Ayush Minister Prataprao Jadhav today said that the recognition of Traditional, Complementary and Integrative Medicine (TCIM) in the New Delhi Declaration is an important step towards strengthening global cooperation in traditional medicine. In a statement, the Minister highlighted that the proposed BRICS Expert Working Group on TCIM under the BRICS Health Track will provide a meaningful platform for Member States to share knowledge, strengthen research and advance evidence-based approaches. The Union Minister further emphasised that India remains committed to promoting Ayurveda and other traditional systems of medicine through scientific research, quality assurance and international collaboration, so that their potential can contribute to safe, effective and affordable healthcare. Secretary in Ministry of Ayush, Vaidya Rajesh Kotecha said, the New Delhi Declaration marks an important step towards advancing structured cooperation on Traditional, Complementary and Integrative Medicine among BRICS countries. He noted that the proposed Expert Working Group could provide a focused platform for sharing evidence, strengthening research collaboration, and improving quality and regulatory approaches.

<><><>**BRICS TEAM/MAIL/1512 HRS.**

**SWATI EP-I 13-09-2026**
**JITENDRA SINGH-CEPI COUNCIL**

Union Science and Technology Minister Dr. Jitendra Singh said, India has moved far beyond the limitations of a decade ago in epidemic preparedness and has built a vibrant bioeconomy, strong vaccine development capabilities and a scientific ecosystem capable of contributing to global preparedness for future epidemics and pandemics. The Minister said this while addressing a high-level evening reception for the Board and Investors Council of the Coalition for Epidemic Preparedness Innovations (CEPI) in New Delhi today. Dr. Singh said India can contribute to the global repository of biomedical solutions for emerging health threats. He added that the country is now well positioned to contribute its scientific capabilities, research infrastructure and disease diversity to the global preparedness architecture, while simultaneously strengthening its own capacity to respond rapidly to emerging health threats. Dr. Singh also called for greater collaboration among the government, academia, industry

and international partners to ensure that scientific capabilities are translated into deployable solutions.

<><><>**PRIYA/1707 HRS**

**SWATI EP-I 13.09.2026**

**NAIDU-CHENNAI AIRPORT**

Union Civil Aviation Minister Ram Mohan Naidu today virtually inaugurated the Cab Pick-up Plaza at Terminal 1 of Chennai Airport. In a social media post, the Airports Authority of India said the inauguration marked another step towards enhancing passenger convenience. The new facility is aimed at providing passengers with an organised, convenient and seamless cab pick-up experience, enabling smoother onward travel from the airport.

<><><>**SAUMYA/PRIYA/17054 HRS**

**SWATI EP-I 13-09-2026**

**CHOUHAN-INTERACTION**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chouhan today interacted with farmers at Krishi Vigyan Kendras and Indian Agricultural Research Institute in New Delhi. In a social media post, Mr Chouhan said the government is working to transform Krishi Vigyan Kendras into reliable centres for addressing farmers' problems. He said the aim is to ensure that farmers receive accurate scientific advice and have access to new technologies at the local level. The Minister said reforms related to staff, timely recruitment against vacant posts and further strengthening of Krishi Vigyan Kendras through Memorandums of Understanding with states are also being undertaken. Mr Chouhan said the prosperity of farmers remains the utmost priority of the government.

<><><>**NITIKA/PRIYA/1823 HRS**

**BAIG :: BK NP-II 12.09.2026**

**NT. CRICKET-T20 ASIA CUP**

In T20 Women's Asia Cup cricket final, India will face defending champions Sri Lanka in Dubai tomorrow. The summit clash will begin at 8 PM Indian time. Seven-time champions India reached the final unbeaten,

topping Group A with three wins before defeating Bangladesh by 40 runs in the semi-final. Sri Lanka also secured their spot in the final, winning all three of their group matches before defeating Pakistan by four wickets in the semi-final. Although India remain the most successful team in Women's Asia Cup history with seven titles, Sri Lanka had previously defeated them in a 2024 title clash, securing their maiden Asia Cup crown.

**<>BAIG/NET/2355 HRS**

**SANT DP-I 13.09.2026**

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red alert for very heavy to extremely heavy rainfall over Gujarat for the day. IMD also issued an orange colour warning for very heavy rainfall over Madhya Maharashtra, Saurashtra, Kutch, Telangana, Vidarbha and Madhya Pradesh today. Heavy rainfall is also expected over Delhi, Haryana, Chandigarh, Punjab, East Rajasthan, and Sub Himalayan West Bengal till tomorrow. According to the Weather Agency, these conditions are likely to prevail over North Eastern states including Arunachal Pradesh, Assam, Meghalaya, and Sikkim during the next two days. The Met Department said that thunderstorm and lightning conditions will continue over Coastal Andhra Pradesh, Marathwada, Tamil Nadu, Puducherry, Karaikal, Bihar, Jharkhand, and Odisha till tomorrow. Similar weather conditions are expected over Uttarakhand, Telangana, Kerala, Mahe, Andaman and Nicobar Islands during the next two days.

**<><>SAMARTH/BHANU/1323 HRS**

**SHUKLA MP-II 13.09.2026**

**CRICKET-T20 ASIA CUP**

In T20 Women’s Asia Cup cricket final, India will face defending champions Sri Lanka in Dubai today. The summit clash will begin at 8 PM Indian time. Seven-time champions India reached the final unbeaten, topping Group A with three wins before defeating Bangladesh by 40 runs in the semi-final. Sri Lanka also secured their spot in the final, winning all three of their group matches before defeating Pakistan by four wickets in the semi-final. Although India remain the most successful team in Women's Asia Cup history with seven titles, Sri Lanka had previously defeated them in a 2024 title clash, securing their maiden Asia Cup crown.

**CB/BAIG/NET/0408**

**SHUKLA** **MP-II** **13.09.2026**

**CRICKET - IND-AFG T20I**

In Men's cricket, India will begin their three-match Twenty20 International series against Afghanistan today at the Arun Jaitley Stadium in Delhi. The first match will start at 7 PM Indian time. The second T20I will be played on Tuesday, followed by the third and final match on Thursday. All three games will be held at the same venue and begin at the same time. T20 captain Shreyas Iyer will lead the Indian side, with Tilak Varma as his deputy. The pace attack includes Jasprit Bumrah, Arshdeep Singh and Yash Thakur. Wicketkeeper-batter Sanju Samson returns to the squad, while spinner Varun Chakaravarthy is also back after recovering from injury. Teenage batter Vaibhav Sooryavanshi has also been named in the team. India have dominated their head-to-head record against Ibrahim Zadran-led Afghanistan, winning eight of their nine T20Is. One match ended without a result.

**CB/BAIG/NET/0403**